# అర్ధవృత్తం

## పి.ఎస్. నారాయణ



ఆఫీసు నుండి ఇంటికి వస్తూనే వాకిట్లో నిలబడివున్న సావిత్రిని చూచి "లోపలకు పద" అన్నాడు సుధాకర్.

అప్పుడు సాయంత్రం ఆరుగంటలయింది. అది హైద్రాబాద్‌లో మియాపూర్‌కు అవతలగా ఇప్పుడే వస్తున్న కాలని.

లోపలకి వచ్చిన సుధాకర్ బూట్లు విప్పి స్టాండు మీద పెట్టాడు. బాత్‌రూంలోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కు వచ్చేటప్పటికి సావిత్రి మంచినీళ్ళ గ్లాసు పట్టుకు వచ్చింది.

"మనం ఈ ఇల్లు వెంటనే ఖాళీ చేస్తే బాగుంటుంది!"

ఆ యింట్లో వాళ్ళు అద్దెకు దిగి ఇంకా వారం కాలేదు!

"అదేం?" అన్నది ఆశ్చర్యంగా భర్త మొహంలోకి చూస్తూ సావిత్రి.

"ఈ కాలనీలో మా ఆఫీసులో పనిచేసే మరో యిద్దరున్నారు... వాళ్ళంటారు...." నసుగుతున్నట్లుగా ఆగాడు "ఇంటామె గుణం మంచిది గాదని!" - ఆమె ఎక్కడ వింటుందోనన్నట్లుగా అటూ యిటూ చూస్తూ అన్నాడు.

సావిత్రి స్థబ్దుగా నిలబడిపోయింది. తనకు ఆమెతో ఏం పరిచయమున్నదని - ఆ మాటల్లో నిజానిజాలు ఆంగీకరిస్తుంది.!

"ఆమె అసలు బయటకే రాదు.... ఒక్కతెపాపం!... మొగుడేమో నెలకు యిరవై రోజుల క్యాంపుల్లోనే వుంటాడట... కొడుకును రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించదట. ఎవరైనా తోడు వుంటారనే ఉద్దేశ్యంతో చిన్న భాగం అద్దెకిచ్చాను - అన్నది!"

- ఈ వారం రోజుల్లో ఆమెను తను రెండు మూడు సార్లు చూశాడు - మనిషయితే అందగత్తే... ముఖం కళ కళలాడుతుంటుంది... పచ్చటి పసిమి... మరల మరల చూడాలనిపించేలా వుంటుంది!

"మీ ఆఫీసులో వాళ్ళకు ఎలా తెలుసునట - ఈమె సంగతి?" ఆమె కంఠంలో కాస్త విరుపు.

"నిప్పు లేందే పొగరాదుగదా!" అతడి డొంక తిరుగుడు సమాధానం.

"అసలు నిప్పుపెట్టేదే మీ మొగవాళ్ళు... అందంగా వుంటుంది.... ఒంటరిగా వుంటుంది.... కథలకు ఇంకా కావాల్సిందేమున్నది? " భర్త మాటలను నిరసిస్తున్నట్లుగా అని విసురుగా లోపలకు వెళ్ళిపోయింది సావిత్రి.

* * *

మూడు రోజుల తరువాత ఓ రాత్రి పది గంటప్పుడు ఇంటి వాళ్ళ భాగంలోనుంచి పెద్ద పెద్ద కేకలు వినబడినాయి.

అరుపులు మొగ మనిషివి.... ఏడుపు ఆడ మనిషిది!

సావిత్రి వారిస్తున్నా వినకుండా వాకిట్లో లైటువేసి తలుపుతీశాడు సుధాకర్. పక్క వాళ్ళ తలుపులు వేసి వున్నాయి. ఏం చేయాలో తోచనట్లుగా అక్కడే నిలబడిపోయాడు.

గేటు తాళం తీసి, బార్లా తెరిచి వున్నదీ అంటే అతడు ఆమెకి తెలిసిన వాడే అయివుండాలి!

తలుపు లోపలే సావిత్రి నిలబడి బయటకు తొంగిచూస్తున్నది భయంగా.

కొద్ది నిముషాల్లోనే వెనుక గదిలో నుంచి వాళ్ళు ముందు గదిలోకి వచ్చినట్లుగా శబ్దం పెద్దదయింది. ఆ పైన పక్కభాగం తలుపులు తెరుచుకున్నాయి. మొగ కంఠం మరింత పెద్దదయింది. ఆ మాటల్లో పొంతన లేని తీరు... తడబాటు... అతడు బాగా త్రాగి వున్నాడనేది తెలియబరుస్తున్నది.

సావిత్రి భర్త చొక్కా పట్టుకు లాగింది 'తలుపు వేసేయండి' అన్నట్టుగా.

సుధాకర్ తలుపు వేయకుండా బయటకు

[illegible] ఆ మనిషి వంకే చూస్తున్నాడు - అతడు [illegible] దిష్టిబొమ్మకు గుడ్డలేసినట్లుగా వున్నాడు. ఈత చెట్టుకు ఆకులు వేలాడుతున్నట్లుగా జుట్టు రేగి వున్నది. గుడ్డలు మాసి అతడి ప్రస్తుత స్థితిని చాటుతున్నాయి.

అతడు బయటకు రావడం ఆలశ్యం ఆ యింటి తలుపులు భళ్ళున మూసుకుపోయినాయి!

గేటు బయటకు వెళ్ళబోతున్న వాడల్లా ఆగి పక్కగా వున్న గులాబీ చెట్టుకున్న పువ్వును కోసి "ఛీ! ముదనష్టపు దానా... చావు!" అంటూ నేలమీద పడేసి కాలికున్న పాత చెప్పులతో నలిపేశాడు.

ఆ పువ్వును నలిపేసినట్లే లోపలున్న ఆమెనూ, ఆమె మనస్సును గూడా నలిపివేశాడని అర్థమయినప్పుడు సావిత్రి మనస్సు ఆమె మీద జాలితో నిండిపోయింది.

సుధాకర్, సావిత్రిల వంక ఒక్కసారి తీక్షణంగా చూచి చటుక్కున వెనక్కు తిరిగి గేటు దాటి తూలుకుంటూ రోడ్డు మీద చీకటిలో కలిసిపోయాడు.

మరునాడు ఉదయం సావిత్రికి యింటామె దొడ్లో కనబడ్డప్పుడు "రాత్రి ఎవరో వచ్చినట్లున్నారు?" అన్నది ఆమె ముఖంలోకే పరీక్షగా చూస్తూ. "మీకు తెలిసిన వాళ్ళేమోనని ఊరుకున్నారు ఆయన!"

ఆమె మొఖమంతా విశాలమయ్యేలా నవ్వింది. "మా ఆయనేనండి... కంది పచ్చడిలోకి నంజుకోవడానికి ఆవకాయనూనె వేయలేదని వీరంగం వేసి వెళ్ళిపోయారు!"

సావిత్రి ఆమె మాటలకు అప్రతిభురాలైంది!

* * *

"గురువుగారు చిదంబరం ఇంట్లో వున్నాడు అంటే - మనకు మందు పార్టీ కొట్టించాల్సిందే!"

అందరూ భళ్లున నవ్వారు.

"సారూ! ఒకటి గుర్తుంచుకోండి... లోపలున్న సంపెంగ కొమ్మలు గోడమీదగా బయటకు వాలినయి అంటే - పూలు ఎవ్వరైనా కోసుకోవచ్చు గదా!"

-లంచ్ టైంలో సుధాకర్ ముందు తరచు జరిగే సంభాషణలు ఇవి - సహోద్యోగుల నడుమ!

ఆఫీసులో పని ఎక్కువగా వుండటంతో ఆ రోజు సుధాకర్ ఇంటికి బయల్దేరేటప్పటికి పొద్దు బోయింది. అమీర్‌పేటలో సెవన్‌సీటరెక్కి మియాపూర్‌లో దిగేటప్పటికి ఎనిమిది గంటలయింది. ఆటో దిగుతుండగానే సన్నటి తుంపర మొదలయింది. ఇంటికి వెళ్ళాలి అంటే కిలోమీటరు దూరం నడవాలి. తను తడిసి ముద్దవ్వక తప్పదు అనుకుంటూ - వాన తగ్గుతుందేమో చూద్దాం - అన్నట్టుగా పక్కగా వున్న చెట్టు క్రింద నిలబడ్డాడు.

అద్దె చవకని దూరంగా వున్నాడు గాని - రోజూ ఉదయం ఓ గంట ప్రయాణం... సాయంత్రం ఓ గంట ప్రయాణం.... సావిత్రికి పొద్దున్నే వంట చేసే హడావుడి... సాయంత్రం తనకోసం నిరీక్షణ - చాలీచాలని జీతాలకు ఈ బాధలు తప్పవు!

ఆలోచనల నడుమ అతడి ముందునుంచి ఓ ఆటో దూసుకుపోయింది. రోడ్డు పక్కనున్న దీపాలకాంతిలో అందులోని స్త్రీ మెరుపులా కనబడి మాయమయింది. పక్కగా ఓ మొగాయన...

చూచింది ఒక్క క్షణమే అయినా ఇట్టే గుర్తించాడు ఆమెను - త్రాగుబోతు భర్తచేతిలో చావుదెబ్బలు తింటుండే అపూర్వ సౌందర్యరాసి... నలుగురూ అనుకుండేలా రోడ్డు మీదకు వాలి వున్న సంపెంగ పొద - తన ఇంటి యజమానురాలు!

ఆ చల్లటి వాతావరణంలో గూడా ముక్కుల్లోంచి ఆవిర్లు బయటకు రాసాగినాయి - అర్థం గాని తపన!

ఆమె ప్రవర్తనకు తను విన్న మాటలకు పొంతన వున్నట్లే అనిపిస్తున్నది. ఆలాంటి మనిషి ఇంట్లో తను అద్దెకున్నా ననుకోవడం మనస్సును కుదిపేస్తోంది.... అంతదాకా ఎందుకు తను ఇంట్లోలేని సమయంలో ఏ రౌడీ వెధవో ఒంటరిగా వున్న సావిత్రిని చూస్తే....

ఆ జల్లులోనే ఇంటికి నడవటం మొదలుపెట్టాడు చిరాగ్గా.... తన వీధి మలుపు తిరుగుతుండగానే ఎవ్వరో చేయి అడ్డపెట్టినట్లుగా జల్లు ఆగిపోయింది.

ఇంటి ముందు కొచ్చేటప్పటికల్లా - సావిత్రి గేటు తీసుకొని రోడ్డు వంకే చూస్తు నిలుచొని వున్నది!

సుధాకర్‌కు చికాకు వేసింది ఆమెను చూస్తుంటే. "పదలోపలకు!" అన్నాడు విసుగుగా

సావిత్రి విచిత్రంగా భర్తమొఖంలోకి ఒకసారి చూచి అతడి వెనగ్గా లోపలకు వెళ్ళింది.

సుధాకర్ సావిత్రితో ఆ మాట అననయితే అన్నాడు గాని - తరువాత తను ఎంతగా నోరు జారాడో అర్థమయినప్పుడు మరింత కలత జెందాడు.

అది కప్పి పుచ్చుకోవాలి అన్నట్లుగా "వెధవ వాన.... వెధవవాన అని.... కాఫీ కలుపు.... ఇంతవరకూ త్రాగనేలేదు!" అంటూ బూట్లు విప్పి, వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలుపుతున్న సావిత్రి వెనగ్గా నిలబడి "ఇంటామె ఎక్కడికైనా వెళ్ళిందా?" అన్నాడు.

"సాయంత్రం వాళ్ళ అన్నయ్య వస్తే ఏవో కొనుక్కోవాలని అమీరుపేట వెళ్ళింది... ఇప్పుడే మీరు వచ్చే ముందే వచ్చింది!"

* * *

రాత్రి పడుకోబోయేముందు సుధాకర్ ఇదే ప్రస్తావన తెచ్చినప్పుడు సావిత్రి అన్నది. " ఆమె వెళుతూ నాకు చెప్పింది.... రేపు రాత్రికి విజయవాడ వెళ్ళాలిట.... అక్కడ వాళ్ళ



## బాయ్‌ఫ్రెండ్‌తో బిజీ

అవకాశాలు లేని ప్రీతీజింగానియా ప్రేమలో పడింది. బాలీవుడ్ చెబుతున్న సమాచారం ప్రకారం ప్రస్తుతం ప్రీతి గౌతంరోడే అనే వర్ధమాన హీరోతో ఆమె ముంబాయిలో షికార్లు చేస్తోందట. ఆమెకే సరైన అవకాశాలు లేవు. తా దూర కంతలేదు. మెడకో డోలు అన్నట్లు ఆ బాయ్ ఫ్రెండ్‌ను హీరోగా తీసుకోమని నిర్మా తలకు రికమెండ్ చేస్తోందట. సినిమా హీరోయిన్లు ఎవరో ఒక అనామకుడ్ని ప్రేమించడం, వాళ్ళని హీరోగా తీసుకోమని నిర్మాతలకు రికమెండ్ చెయ్యడం బాలీవుడ్ హీరోయిన్‌లకు పరిపాటే. తెలుగు సినిమాల్లో ఆమె నటించడం మానెయ్యడానికి కూడా ఆ బాలీవుడ్ హీరోనే కారణం అని తెలిసింది. అక్కడ-అమ్మాయి ఇక్కడ అబ్బాయిలా కాకుండా ఇద్దరూ కలిసే అవకాశాలు వెతుక్కోవాలని నిర్ణయించుకున్నారట.

మామయ్య కూతురు పెళ్ళిట... పెళ్ళి బట్టలేవో కొనుక్కురావాలన్నది.... అయినా ఇందులో కొత్తేమున్నది.... ఆడది స్వంత అన్నతో వెళుతున్నా కథలల్లటంలో మీ మొగవాళ్ళు ఘనులు!"

సావిత్రికి ఆమె గురించి ఏ మాత్రం చెడుగా అనుకోవటం యిష్టం లేనట్లుగా మాట్లాడుతోంది - కారణం ఆమె తోటి స్త్రీ అవ్వటమే అయివుండవచ్చు!

"నాకయితే ఇల్లు ఖాళీ చేయటమే ఉత్తమమని పిస్తోంది!" అన్నాడు సుధాకర్.

సావిత్రి మాట్లాడలేదు - అంత చవకలో అన్ని వసతులతో వున్న ఇల్లును ఎవరో ఏదో అంటున్నారని వదులుకోవటం ఆమెకు ఇష్టం లేదు.

"వట్టి వెధవ గాలి కబుర్లు... మీరు ఎన్నైనా చెప్పండి... ఇల్లు ఖాళీ చేసే ప్రసక్తే లేదు!" తీక్షణంగా వున్నది సావిత్రి గొంతు ఆక్షణాన.

✳ ✳ ✳

ఇంటామె ఊరికి వెళ్ళిన మరునాడు రాత్రి ఏడుగంటలప్పుడు సావిత్రి సుధాకర్ ఆరు బయట కుర్చీలు వేసుకు కూర్చొని వున్న సమయంలో గేటు దగ్గర చప్పుడయింది.

తలెత్తితే లోపలికి వస్తున్న ఇంటామె భర్త కనపడ్డాడు.

లోపలకు వచ్చిన ఆయన వాళ్ళ భాగం దగ్గరకు వెళ్ళినవాడల్లా దానికి వేసి వున్న తాళాన్ని చూస్తూ నిలబడిపోయాడు.

"ఆమె మామయ్య కూతురు పెళ్లయితే విజయవాడ వెళ్ళారు!" అన్నాడు అతడివైపుకు రెండడుగులు వేసి.

అతడు విసురుగా తలెత్తాడు. చింపిరి జుట్టును చేత్తో పట్టుకుని పీక్కుంటూ " పెళ్ళా పాడా... ఎవడితో కులకటానికి వెళ్ళిందో!" అంటూ విసురుగా వెనక్కు తిరిగాడు.

అతడి మాటలు వింటూనే అవాక్కయ్యాడు సుధాకర్. ఏం మాట్లాడాలో అర్థం కానట్లుగా అతడినే చూస్తూ వుండిపోయాడు.

సావిత్రి భయం భయంగా అటే చుస్తూ కుర్చీ లోంచి లేచి తమ భాగం తలుపు దగ్గరకు వెళ్ళి నిలబడింది.

అతడు తూలుకుంటూ సుధాకర్ ముందుకు వచ్చి నిలబడ్డాడు "చెప్పు.... ఏ లాడ్జికెళ్ళిందో చెప్పరా... ఇప్పుడే వెళ్ళి దాన్ని నరికి ముక్కలు చేసి వస్తాను!" అన్నాడు అరుస్తున్నట్లుగా.

ఆ అసహ్యకరమైన మాటలతో పాటు అతడు త్రాగిన నాటు సారా కంపు సుధాకర్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది.

సుధాకర్ అసహనంగా ఓ అడుగు వెనక్కు వేశాడు.

"అబద్ధాలాడితే ఊరుకునేది లేదు.... ఈనెల అద్దె ఇచ్చారా... ఆ డబ్బులిటియ్... యివ్వు ముందు!" పెద్దగా దూరంగా అక్కడక్కడా వున్న యిళ్లవాళ్లకు గూడా వినబడేలా కేకపెట్టాడు" "ఇవ్వకపోయినావో ఇప్పుడే నీ సామాన్లు బయట పారేస్తాను!"

సుధాకర్ మొఖం తెల్లగా పాలిపోయింది అతడి మాటలకు.

"పోనీయ్ రెండొందలు కొట్టు... నేపోతాను... నువ్వూ అదీ ఏం చస్తారో చావండి...ఊ పడేయ్!" అతడు ఊగిపోతున్నాడు.

నోటి వెంట ఏ మాటా వెలువడనీయకుండా సుధాకర్ దవడ ఎముకలు బిగుసుకు పోతున్నాయి. అతడి అసభ్య పదజాలం అతడి మీద విసురుతున్న విషపూరిత బాణాల్లా వున్నాయి.

"వందయినా యివ్వు... లేదా నా సంగతి నీకు తెలుసుగదా!" మీదిమీదికి రాసాగాడు అతడు.

అతడిని ఎంత త్వరగా వదిలించుకుంటే అంతమంచిది అన్నట్లుగా లోపలకు వెళ్ళి చొక్కా జేబులోనుంచి వందరూపాయిలనోటు తీసుకుని బయటకు వచ్చాడు సుధాకర్.

సావిత్రి బొమ్మలా తలుపు దగ్గరే నిలబడి వున్నది.

"చెల్లెమ్మా! నేను మా ఆవిడను కంట్రోల్లో పెట్టినట్లుగా నువ్వు నీ మొగుడ్ని కంట్రోల్లో పెట్టకపోయినావో ఇద్దరినీ కలిపి ఒకేసారి లేపేస్తాను! ఆఁ... " అంటూనే సుధాకర్ చేతిలోని వందరూపాయల నోటును లాక్కొని, తూలుకుంటూ, తిట్టుకుంటూ గేటు దాటాడు అతడు.

✳ ✳ ✳

'యింటామె ఊరు నుంచి వస్తే వెంటనే ఇల్లు ఖాళీ చేస్తున్నామని చెప్పేయాలి' అనే నిర్ణయానికి వచ్చేశాడు - ఆ త్రాగుబోతు నానామాటలూ అని డబ్బు గుంజుకు వెళ్ళిపోయిన మరుక్షణంలోనే సుధాకర్. మూడురోజులయినా తిరిగి మనస్సుకు స్వాస్థత చిక్కలేదు.

వాడిని గురించిన ఆలోచనలతోనే చికాగ్గా ఆ సాయంత్రం ఆరుగంటలప్పుడు మియాపూర్ చౌరస్తాలో సెవన్‌సీటర్ ఆటో నుంచి దిగాడు సుధాకర్. ఆ యింటికి వెళ్ళాలంటేనే అసహ్యమేస్తోంది.

అక్కడ రోడ్డు మధ్యలో జనం గుంపుగా నిలబడివున్నారు. పక్కగా లారీ ఆగి వున్నది. పోలీసులు జనాన్ని అదుపు చేయటానికన్నట్లుగా లాఠీలు ఊపుతున్నారు.

ఏమైందో అన్నట్లుగా గుంపులోకి తొంగి చూశాడు సుధాకర్.


యాక్సిడెంట్... ఓ మనిషి నడిరోడ్డుపై బోర్లాపడి వున్నాడు... తల దగ్గరంతా రక్తం... చచ్చినట్లే వున్నాడు.


సన్నగా మాసిన గుడ్డల్లో వున్నాడు. చింపిరిజుట్టు. అనుమానంగా ముందుకో అడుగు వేసి ఆత్రంగా వంగల్లా చూశాడు. ఆ శవం మొఖంలోకి సుధాకర్ - పొడుగు మొఖం... పొడుగు ముక్కు.... పెద్దపెద్ద కళ్ళు.... ఇంకా తెరుచుకునే వున్న నోరు....

అతడు తన ఇంటి యజమానురాలి త్రాగుబోతు భర్త!

సుధాకర్ కంగారు పడ్డాడు- అతడు ఎంత త్రాష్టుడయినా ఆమె మెళ్లో మూడు ముళ్ళూ వేసిన మొగుడు!

వెనక్కు తిరిగి, ఆ గుంపులోనుంచి బయటకు వచ్చి ఆటో మాట్లాడుకుని ఇంటికి వచ్చాడు గుండె దడదడలాడుతుండగా సుధాకర్.





## ప్రత్యేక పాత్రలో సుమన్

యాక్షన్ చిత్రాలు చేసినా అవకాశాలు రాకపోవడంతో ఇక సుమన్ ప్రత్యేక పాత్రలకే పరిమితం కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన చేతిలో హీరోగా ఒక్క చిత్రం కూడా లేదు. దీనితో కె. రాఘవేంద్రరావు నిర్మిస్తోన్న 'గంగోత్రి' చిత్రంలో సుమన్ ఒక ప్రత్యేక పాత్రలో నటిస్తున్నాడు.

తమ యింటి యజమానురాలు ఊరి నుంచి వచ్చిందన్నట్లుగా వాకిటి తలుపు దగ్గరకు వేసి వున్నది. గేటు తీసిన శబ్దానికి బయటకు వచ్చిన సావిత్రిని గూడా గమనించకుండా ఆమె భాగం తలుపు నెట్టుకుంటూ లోపల కాళ్లు పెట్టాడు సుధాకర్.

"ఏమండీ!" ఆదుర్దాగా పిలిచాడు.

ఎదురుగ్గా వున్న నిలువెత్తు అద్దంలో చూచుకుంటూ బొట్టు పెట్టుకుంటున్నదల్లా అతడి పిలుపుకు మెడతిప్పి ఎవరా అన్నట్లుగా విచిత్రంగా చూచింది.

"మీ వారు..."

ఆమె అతడి రాకకు కారణం తెలిసినట్లుగా మొఖం మ్లానమయింది - మధ్యాహ్నం తను ఊరు నుంచి రాగానే సావిత్రి చెప్పిన విషయం గుర్తుకు రాగా.

"ఇందాక సావిత్రి గారు చెప్పారు లెండి... కోపం తెచ్చుకోవద్దు... మరోసారి అలా జరక్కుండా చూస్తాను!"

సావిత్రి ఖంగారుగా భర్త ఆమెతో ఎక్కడ తగువులాట పెట్టుకుంటాడో నన్నట్లుగా వెనగ్గా వచ్చింది.

"అదికాదు... అదికాదు!..." ఎలా చెప్పాలా అన్నట్లుగా తడబడ్డాను సుధాకర్. "మియాపూర్ సెంటర్‌లో యాక్సిడెంట్ అయింది మీ వారికి... తలకు దెబ్బతగిలింది... పోయారనుకుంటాను!"

ఎలాంటి ఉద్వేగమూ లేకుండా కాస్త వంకర పోయినట్లున్న బొట్టును సరిచేసుకునే ప్రయత్నంలో దానిని పెద్దది చేస్తూ "అలాగా!" అన్నది ఆమె.

❋ ❋ ❋

భర్త పోయాడూ అని చెబితే పీడా విరగడయిపోయిందన్నట్లుగా వున్న ఆమె నైజం అర్థమయింది గదా... ఆమె ఎంతకైనా తెగించిన మనిషి అని.... ఊహూఁ ఇక ఈ ఇంట్లో వుండటం నా వల్ల కాదు!" అన్నాడు రాత్రి పదకొండు గంటలప్పుడు సుధాకర్ భార్యతో.

"ఆమెను ఆ కోణం నుంచే ఎందుకు చూస్తారు?... ఆమె వివాహ జీవితంలో ఇంతవకూ పొందిన అనుభవాన్ని మొఖంలో ఆ క్షణాన అలా ప్రతిబింబించి వుండవచ్చు... మీ మొగవాళ్లకు భర్త చేతుల్లో అష్టకష్టాలు పడే ఆడవాళ్ల మనస్సులు అంతతేలిగ్గా అర్థం కావు!" అన్నది సావిత్రి చిన్నగా - అనునయంగా.

పక్కింట్లో సందడి ఇంకా తగ్గలేదు. బంధువులు చాలా మంది వచ్చారు.

- యింటి యజమాని శవాన్ని ఉదయానికి గాని ఇవ్వరట పోస్టుమార్టం తరువాత!

❋ ❋ ❋

పదమూడు రోజులు సావిత్రి పట్టుదలతో మనస్సును ఉగ్గపట్టుకున్న సుధాకర్ ఇంకా అలస్యం చేయలేదు.

ఆమెను ఆ గృహంలో వంటరిగా వదిలి బంధువులంతా వెళ్ళిన మరుక్షణంలోనే సావిత్రిని తీసుకొని ఆమె భాగంలోని కెళ్ళాడు తన నిర్ణయాన్ని చెప్పేటందుకు.

ముందు గదిలో ఆమె విగ్రహంలా కూర్చొని వున్నది. తెల్లటి చీరలో - బోసి మెడతో, కుంకుమ లేని నుదిటితో...

ఆమె పక్కగా ఓ పది సంవత్సరాల కుర్రాడు - ఏమిటో ఈ ప్రపంచమే అర్థం కావటం లేదు అన్నట్లుగా అమాయకంగా చూస్తూ.

వాళ్ళిద్దరూ వెళ్ళి ఆమె ఎదురుగ్గా కూర్చున్నారు.

సుధాకర్ ముందుగా నోరు విప్పాడు "మీరు ఏమీ అనుకోవద్దు... మేం ఇల్లు ఖాళీ చేద్దామనుకుంటున్నాం!"

ఆమె జీవం లేని నవ్వు నవ్వింది.

"అలాగే! మీ యిష్టం... ఎవ్వరూ ఎవ్వరినీ ఆపలేరు గదా! నేను జీవితంలో ఎప్పుడూ ఒంటరి దాన్నే... ఏ దౌర్భాగ్యుడి వలన నేను నలుగురిలో అవమానాలు పొందుతూ వచ్చానో ఆయన లేడిప్పుడు... ఆయన చేసిన ఒకే ఒక మంచి పని నా భవితకు ఓ తోడును ఏర్పరిచి వెళ్ళాడు!" అంటూ పిల్లవాడిని దగ్గరకు తీసుకున్నది. "నిన్నటి దాకా ఆయన నీడ పడకుండా పెంచిన వీడిని ఆయన పోయిన మరుక్షణంలోనే ఇక నా నీడలోనే వుండేలా తెచ్చుకున్నాను... మా మామయ్య ఈ ఇంటిని తన నికృష్టపు కొడుకు నుండి నన్ను రక్షించటానికే నాపేరున కట్టించాడు. ఆయన బ్రతికి వున్న రోజుల్లో... దాన్ని నేను అమ్మనీయటం లేదనే తరచూ ఆయన చేతిలో దెబ్బలు తింటున్నది... అంతేగాకుండా మా మామయ్య ఆయనకు తెలియకుండా కొంత డబ్బును గూడా నాకోసం జాగ్రత్త చేశాడు రహస్యంగా... ఆయనకు తెలిసివున్నట్లయితే నన్ను చంపయినా దాన్ని గుంజుకువెళ్ళి నాశనం చేసి వుండేవాడు... ఇప్పుడు ఆ డబ్బు, ఈ ఇల్లు, ఇంటి మీద వచ్చే అద్దే మాకు అధారం... ఇక మీలాంటి మంచి వాళ్ళ సాయం వుంటే నేను వీడిని వృద్ధిలోకి తీసుకురాగలననే నమ్మకం నాకున్నది... మీరు ఈ ఇంట్లో ఉండటమా... వెళ్లడమా అనేది మీ యిష్టం...!" ఆమె చేతులు జోడిస్తూ అన్నది.

ఆమె మాటలు విని ఇక ఏం మాట్లాడాలో తెలియనట్లుగా సుధాకర్, సావిత్రి లేచి తమ భాగంలోకి వచ్చేశారు.

"నాకు ఆమెను చూస్తే జాలి వేస్తున్నది... పోనీయ్ కొన్నాళ్లు ఆమెకు సాయంగా వుందామా?" అన్నాడు సుధాకర్ తరువాత కాసేపటికి.

సరస్వతి దగ్గరకు వెళ్ళేటంతవరకు ఆ ఇంట్లో వుండటానికే నిప్పుల మీద వున్నట్లుగా బాధపడిన ఆయన ఆ క్షణపు మాటతీరు ఆమెను ఆలోచనలో పడేసింది. అంతేకాదు ఆమె మనస్సును ఓ సుడిగాలి లాంటి భయం గిరగిరా తిప్పి ఎక్కడికో విసిరేసింది.

"త్రాగుబోతు, త్రాష్టుడు... నలుగురూ అనుకుంటున్నట్లుగా ఆమె ఏదైనా తప్పుడు పని చేసినా మొట్టికాయలు వేసేటందుకు మొగుడనేవాడు వున్నాడు ఇన్నాళ్ళు... ఇప్పుడు ఆమె స్వేచ్ఛాజీవి.... ఆమెలాగానే ఎర్రగా, బుర్రగా వున్న తన మొగుడికి గాలం వేసిందీ అంటే తన కొంప నిట్టనిలువునా కూలిపోతుంది.... అసలే ఈ వయస్సు బహు ఛండాలప్పుది... తరువాత ఏడ్చి ఏం లాభం!" అనుకున్నది గుండె మీద చేయి వేసుకుంటూ.

వెంటనే భర్త చేతిని గట్టిగా పట్టుకొని "వద్దు... మనం ఇక ఇక్కడ వుండవద్దు... వెళ్ళిపోదాం - మరో ఇల్లు చూడండి!" అన్నది సావిత్రి ఖంగారుగా! ❋